# "అయిదు పదులు ......"

రచన :- శ్రీ దేవులపల్లి గోపాలక్రిష్ణ

సాయంత్రం బస్‌స్టాపు ప్రక్కగా నడుస్తున్నాను. "చినబాబూ, చినబాబూ అంటూ ఎవరో పిలిచారు. వెనుదిరిగి చూశాను. బస్సుస్టాండు దగ్గరనుంచుని. ఎవరో పల్లెటూరి స్త్రీలాగుంది. చంకన జారిపోతున్న ఐదేళ్ళ కుర్రాణ్ణి సరిగా ఎత్తుకుంటూ నావేపు నవ్వుతోంది. ఎవరామె ఎక్కడాచూసిన గుర్తులేదే! బహుశా నన్నుకాదేమో అనుకొని వెనక్కి తిరిగాను, చినబాబూ, చినబాబూ, నిన్నే చినబాబూ, ఆమె ఈమారు కొంచెంగట్టిగానే పిలిచింది, దగ్గరగా వెళ్లాను ఆమె నావేపు చూసి నవ్వుతోంది. నవ్వుతున్నప్పుడు అదంగా ఆమె కనుబొమలు ముడివడ్డాయి. వెళుతున్న మగాడ్ని పిలిచి ఇంతధైర్యంగా నవ్వుతోంది. ఎవరబ్బా, అని సందిగ్ధంలో పడ్డాను. అక్కడున్న జనంకళ్లు మామీదే ఉన్నాయి, అంతమంది జనంలో అపరిచితమైన ఒక ఆడదాని ఎదుట బెల్లంకొట్టిన రాయిలా నిలబడిపోవాల్సొచ్చింది మస్తిష్కంలో 'విస్టాక్స్'లా ఆలోచనలు, పరిభ్రమిస్తోన్నాయి. ఆమె వాలకం అదీ చూస్తే ఎక్కడో చూసినట్టనిపిస్తోంది. "గుర్తించలేదాచినబాబూ," ఆమె పళ్లు బాగా కనిపించేట్టుగా నవ్వుతూ అంది. మరో సమయంలో అవుతే ఆమె పళ్లు కవులు వర్ణించినట్టుగా ఉన్నాయా లేవా అని పరీక్షించేవాడినేగాని, అది నడివీధి అందులోనూ బస్సుస్టాండు. "లేదు" అన్నాను ముక్తసరిగా. "నేను, బాబూ, రత్తిని ఆమె నిర్మలంగా నాముఖంలోకిచూస్తూ అంది. ఈపేరు ఎక్కడో విన్నట్టుంది. కాని సరిగా జ్ఞాపకంరావడంలేదు." పాలెం, బాబూ మాది, శానా మారిపోయారు. మారాజులకు మేమేడగుర్తుంటాం" ఆ మాటల్లో వ్యగ్యం, అభిమానమూ గోచరించాయి. అవును, పాలెం కొన్నాళ్ల క్రితం మేందొరలుగా గౌరవించబడిన గ్రామం. రత్తి ఎవరో ఇప్పుడు జ్ఞాపకానికొచ్చింది. ఎందుకో నాకుతెలియకుండానే నాశరీరం ఒణికింది. తొందరగా గుర్తించలేకపోయాను రత్తీ" అన్నాను నవ్వేస్తూ. ఇప్పటికయినా గుర్తించబడ్డగలిగానన్న ధీమా, ఆనందం, వ్యక్తపరుస్తూ రత్తి మళ్ళీ నవ్వింది. పాలెంలో, భూములమ్మేశారంటగా, ఇప్పుడేం జేస్తున్నారు బాబూ" అంది, వ్యాపారం చేస్తున్నా" అన్నాను. మాటలు పెంచటం ఇష్టంలేక. "పెళ్లయిందంటగా, ఏమన్నా పిల్లలా" ఈమాటు విచిత్రంగా నవ్వుతూఅంది. "ఆ, ఒక్కకొడుకు" ఇక వాగుండదని అడిగాను. "ఏం రత్తీ పాలెంవదిలి ఇలావచ్చావ్." "మా ఆయనకీడ మిల్లుల్లో పనయిందిగా" అంది దీర్ఘంతీస్తూ. అమ్మాయిగార్ని సుడాల్నుంది, ఓసారి మీయింటికి రానా బాబూ పరధ్యాన్నంగా ఆలోచిస్తున్న నాకు రత్తిమాటతో కొరడాతో ఛెళ్ళున కొట్టినట్టయింది. "అది ఇక్కడలేదు పుట్టింటికెళ్ళింది" అన్నాను తడబడతూ. రత్తి నాతడబాటు కనిపెట్టింది. "అంతబయమెందుకు సినబాబూ, అమ్మాయిగారికీ అసలు సంగతి సెబుతాననా అంది ముసిముసిగా నవ్వుతూ." లేదు, నిజంగానే పుట్టింటికెళ్ళింది రత్తీ! అన్నాను నవ్వుతూ. 'మరయితే ఇంకామంచిదే మీరుండారుగా' అంది చక్రాల్లా కళ్లుతిప్పుతూ. ఆకళ్లలో ఏదో వెలుగువెలిగింది. లోపల బెరుగ్గా ఉన్నా పైకి నవ్వేశాను. 'అంతా మరిసిపోయావు సినబాబూ, మీకిట్టంలేకపోతే రానులెండి' అంది ఎన్నాళ్ళక్రిందటి విషయాల్నో త్రవ్వుతూ. రోడ్డుమీద ప్రేక్షకులసంఖ్య ఎక్కువవడంతో కుర్రాడి చేతిలో ఓ రూపాయికాయితముంచి వస్తా రత్తీ! అన్నాను. 'ఇప్పుడునేనేం అడగలేదుగా, ఎందుకు సినబాబూ, ఈవరకే 50 రూపాయలిచ్చారు, అంది రత్తి వ్యంగ్యంగా, ఫరవాలేదుఉంచు అని గబగబా వచ్చేశాను.

పార్కులో కూర్చొని ఆలోచిస్తున్నాను. జీవితం చాలా విచిత్రమయినది. అనేక సంఘటనలు మనజీవితంలో తటస్థపడతాయి. కాని అన్నీ మనంగుర్తుంచుకోం. మనమెందరినో కలుసుకుంటాం కాని మనకన్నా హెచ్చు అంతస్థుగల వ్యక్తుల్నే జ్ఞప్తికుంచుకుంటాం. రత్తిని నేను జ్ఞాపకం ఉంచుకోలేదు. కాని రత్తినన్ను మరవలేదు. నిజంగా నేను ఈవిషయంలో క్రూరుణ్నే. దాదాపు ఆరేళ్లపిదప రత్తి ఈనాడు కాకతాళీయంగా తటస్థపడింది. రత్తితో పరిచయంకొద్దికాలమేఅయినా, అపూర్వం. రత్తి అప్పుడెంతో అమాయకంగా కనిపించేది కాని ఈనాడు గడుసుదేరింది. జీవితం నేర్పిన పాఠాలవల్ల కాబోలు, "అమ్మాయిగారు లేకుంటేనేం, మీరుండారుగా సినబాబూ" అని ఎంత గడుసుగా అంది గతస్మృతులన్నీ జ్ఞాపకానికొస్తున్నాయి.

ఆరేడేళ్లక్రిందటిమాట. పాలెంలో మాకు భూములుండేవి మాకుటుంబమంతా పట్నంలో ఉండేవాళ్ళం నేనప్పుడు బి ఏ. చదువుతున్న రోజులు. నాన్నగారు అప్పుడప్పుడూ భూములు చూడ్డానికి వెళ్లేవారు. ఓసారి నాన్నగారికి ఒంట్లోబాగాలేకపోతే నేను పాలెంవెళ్ళాను భూములు చూద్దామని పాలెంకి రెండుమైళ్ళ దూరంలో బస్సు ఆగుతుంది. అక్కడదిగి సవారి బండీమీద పాలెం చేరుకోవాలి. పాలేరు తెచ్చిన సవారి బండిలో బయలుదేరాను. గిత్తలమెళ్లో మువ్వలు మ్రోగుతున్నాయి. గిత్తలు 'రిధమిక్'గా' అడుగులేస్తూపరిగెడుతున్నాయి. ఎగుడుదిగుడుగా ఉన్నబాట, ఇరుప్రక్కలా ఏపుగా ఎదిగిన జొన్నచేలూ, చేలో దోసతీగెలూ, బాగా ఊరిన దోసకాయలూ. ఆ ప్రయాణం ఎంతో ఆహ్లాదంగాఉంటుంది. పాలేరు వెంకడు పాలెం విశేషాలు చెబుతున్నాడు. చేలమీద ఎగిరే రంగురంగుల పిట్టల్ని చూస్తూవింటున్నాను. పల్లెసమీపిస్తున్నాకొద్దీ ఉత్సాహం ఎక్కువయింది. అక్కడక్కడా మోట

తోపులూ, పంటపొలాలూ, పొలాలమీంచి వీచే చల్లని పిల్లగాలి ఎంతో ఆహ్లాదంగా ఉంది వాతావరణం. ఆఖరికి పొలెం ప్రవేశించాం. ఇటుకయిన బాట. అటూ ఇటూ పెద్ద పెద్ద పాకలూ. ఒకటీ అరా, పెంకుటిళ్ళూ ఇదీ అప్పూరి పరిస్థితి. ఊరికి అవతలవేపున ఉంది మా బంగళా. ఊరిలోంచి బండిపెళ్తుంటే ఆడామగా అంతా విచిత్రంగా చూస్తున్నారు. నీళ్ళ బిందెలు చంకలో ఉంటే, భారానికి ఒంగిపోయిన నడుముంతో స్వాగతం పలుకుతున్నట్టు కనిపించాయి అక్కడి వనితలు. పట్నవాసి వస్తున్నాడంటే ఎంతో ఆనందం అక్కడి ప్రజలు. అందులోనూ దొరవారి కొడుకును. బండిదిగి బంగళాలోకెళ్లాను. బంగళా అంతా ఊడిచి శుభ్రంగా ఉంది. స్నానానికీ భోజనానికీ ఏర్పాట్లు కరణంగారు చేయించాడు. అంతా సవ్యంగా, సుఖంగా గడిచిపోయింది. తీరిగ్గా కుర్చీలో కూర్చున్నాను కింద చాపమీద కరణం, మరికొందరూ కూర్చొని చెబుతున్నారు, ఊరి విశేషాలూ, వ్యవసాయంలోని సాధకబాధకాలగురించి, వినక తప్పదు కాబట్టి ఊఁ కొడుతూ కూర్చున్నా. ఇంతలో ఎవరో వ్యక్తి వచ్చి దండాలు బాబుగారూ అన్నాడు. అతని పక్కన ఒక అమ్మాయి నిలబడిఉంది. ఆవిడచేతిలో ఒక పళ్ళెముంది. పళ్లెంలో చిల్లరడబ్బులూ, పసుపు కుంకుమా ఉన్నాయి. ఆ అమ్మాయి నల్లగాఉన్నా అందంగా, ఆరోగ్యంగా ఉంది. కొత్త ముతకచీర కట్టుకొని ఉంది. యవ్వనపు ఛాయలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. ఎగుమవ్వికట్టిన కొప్పులోంచి బంతిపూలు తొంగిచూస్తున్నాయి. మరీ అంతగా చూస్తే బావుండదని ఏమిటన్నట్టు చూశాను అవ్యక్తివేపు. "నాపేరు మల్లిగాడయ్యా వైనెలలో నా బిడ్డ పెళ్ళిచేద్దామనుకుంటున్న. ఏమైనా ఇనాం చెప్తారని" ... మిగతా వాక్యం పూర్తిచేయకుండా మీసాంచాటున నవ్వేశాడు. పెళ్ళికి ఇనాములివ్వటమేమిటో అర్థంకాక కరణంవేపు చూశాను. "అవును బాబూ. పెళ్ళికి బక్షీసు అడుక్కోడం ఇక్కడి రైతుల అలవాటు. ఊరి పెద్దఆసామి, పెద్దమొత్తమియ్యాలి. ఇలాగే ఊరివాళ్ళంతా ఇస్తారు. ఇలా పెళ్ళిళ్ళకి చందాలడుగుతారు ఇక్కడి చిన్న రైతులు". కరణం వ్యాఖ్యానించాడు. "రైతులదగ్గర్నుంచి ఇంకా డబ్బు రావాల్సుంది, సాయంత్రం కనిపించు చూస్తాను అన్నాను". మల్లిగాడూ, కూతురూ వెళ్ళిపోయారు. తరువాత కరణం, వచ్చిన ఆసాములూ ఇవ్వాల్సిన కిస్తులిచ్చి వెళ్ళిపోయారు.

సాయంత్రం తోటవేపు షికారు వెళ్లాను. రచ్చబండదగ్గర జనం పోగయిఉన్నారు. ఏంటోననుకున్నందుకి వెంకడు చెప్పాడు. తోటలో పాలేరు వెంకడు చెప్పాడు, ఊళ్లో ఎవరోవ్యక్తి, పరాయి ఆడదానితో సంబంధం పెట్టుకున్నాట్ట, అది తెలిసి దాని మొగుడు ఆ ఇద్దర్నీ కరణందగ్గరికి లాక్కొచ్చాట్ట తప్పుచేసిన ఆ వ్యక్తిని కరణం చితకబాదించాట్ట. ఇదీ వెంకడి కథనం. "అవును కరణం మంచిపని చేశాడు, అలాంటి వ్యక్తిని ఇంకా తన్నాల్సిందే" అన్నాను అప్రయత్నంగా.

సాయంత్రం సంజచీకట్లు కమ్ముకుంటున్నాయి, చల్లనిగాలి వీస్తోంది. ఇళ్ళకు పశువులు మళ్ళుతున్నాయి. ఎవరో పసులకాపరి వేణువు ఊదుతున్నాడు. నేనూ వెంకడూ, బయలుదేరాం. దారిలో కరణం కనిపించి, భోజనానికి ఆహ్వానించాడు. తర్వాత బంగళా చేరుకున్నాం. అన్నం తినొస్తానని చెప్పి వెంకడు వెళ్ళిపోయాడు. బంగళా వరండాలో మసిబట్టిన లాంతరు గుడ్డి వెలుగు ప్రసాదించడానికి వృథా ప్రయాస చెందుతోంది. కచ్చడపుగిత్తలు ఆవరణలో గడ్డిమేస్తుంటే వాటిని చూస్తూ కూర్చున్నాను. గేటు తెరచుకొని ఎవరో మెల్లిగా లోపలికొచ్చారు. 'ఎవరూ?' అన్నాను. "ఇప్పటికి రెండుసార్లొచ్చిన, మా అయ్యతోలిండు" వరండా మెట్లదాకా వస్తూఉంది ఎవరో స్త్రీ. మనిషి సరిగా కనిపించడంలేదు పైకి రా అన్నాను వరండా మెట్లెక్కి వచ్చి కుర్చీకి కొంచెం దూరంలో నిలబడింది. మసక వెలుగులో పరీక్షగా చూశాను. స్త్రీ సహజమయిన బిడియంతో ఒదిగినిలుచుంది. అక్కడక్కడా మాసికలువేసిన తెల్లజీరకట్టుకొంది. పల్చని ఆచీరలోంచి యవ్వనపు ఒంపులు బాగా కనిపిస్తున్నాయి. యవ్వనపుబింకంతో వక్షం ఎగిరిపడుతోంది. గుండ్రని ముఖం, చిన్ననోరు, మనిషి అందంగా ఉంది. పేరేమిటన్నాను 'రత్తి' మల్లిగాడికూతుర్ని బిడియపడుతూ, భయపడుతూఅంది ఏం కావాలి అన్నాను ఆమెవేపుమరీపరీక్షగా చూస్తూ. "ఇనాం ఇప్పించండి" అంది. 'ఏం ఇయ్యమంటావ్' కళ్లలోకికోరికగా చూస్తూ అన్నాను. మీ ఇష్టం. అంది కొంగువేలుకు చుట్టుకుంటూ 'ఇనామిస్తే నాకేమిస్తావ్' దగ్గరగా జరిగి అన్నాను. మౌనంగా నిలుచుంది. ఒంచినతలని రెండుచేతుల్లోకి తీసుకుంటూ 'ఎలాఉన్నాను' అన్నాను. మాటాడదు. ఇదో ఇనాము అని హృదయంమీదికి లాక్కున్నాను. పెనుగులాడుతుందేమోనసుకున్నాను కాని సులభంగా లొంగిపోయింది, చీకటితో పోరాడలేక చమురులేని లాంతరు భగ్గుమని ఆరిపోయింది. ఇన్నాళ్ళూ జాగ్రత్తగా దాచుకొన్న తన యవ్వనాన్ని, ప్రథమంగా నాకానాడు, ఆనిశీధిలో ప్రసాదించింది రత్తి.

ఆ మరునాడు ఉదయాన మెరపతోట చూడ్డానికెళ్లాను. తోటలో పెద్దపాలేరూ వాడి భార్యా మాటాడుకుంటున్నారు. అదేమో నీరసమవుతోంది, వాడేమో చుట్ట చుట్టుకుంటున్నాడు. "రత్తి పెళ్లికి పైకం బాగా వసూలయిందట అంది" 'ఎంతయిందంట' వాడడిగాడు 200 దాకా అయిందట అంది. బుగ్గమీద వేలుతో నొక్కుకుంటూ.

"సినబాబే 50 రూ॥ ఇచ్చినారట, మారాజులు, అరికేం ఎంతయినా ఇస్తారు. అదేదో పెద్దవిచిత్రంగాచెబుతోంది. 'అఁ. అఁ. మారాజులు పున్నేనికిచ్చింరా? నాకంత ఎంకడు జెప్పిండులే' వాడు ఈసడింపుగా అంటున్నాడు. వెంకడు, ఏంటిచెప్పాడు, తను రాత్రి రత్తితో గడిపినట్టు వెంకడు పసిగట్టలేదుగదా? ఏమో! వాడికా అవకాశాలున్నయ్. మరీ ఆలస్యంచేస్తే వీడు

(తరువాయి 28 వ పేజీలో)

హం ఒక్కటేచాలు, ఆ దేవాలయ శిల్ప సంపదకు నిదర్శనం. (ప-3) దేవాలయం లోపలి ప్రాకారం రాతిగోడ మీద ఆలయంకు సంబంధించిన శిలాశాసనం కలదు.

విరతేశ్వరాలయంలోనే ఒక పొడుగాటి పాలరాతి స్తంభం వున్నది. (ప – 4) ఇది స్థూపందగ్గరిదని దానిని సుబ్రహ్మణ్యేశ్వరుని ఎదురుగా ఆలయంలో ప్రతిష్ఠించారని ప్రజల విశ్వాసం. దీనిమీద రెండు పడగల నాగుపాము శిల్పం చెక్కబడి వుంది. పడగకు కోటి బంగారు నాణెములు. అనగా రెండుకోట్ల బంగారు మొహరీలు ఈ ప్రాంతంలో ఉంచారని కొందరి అభిప్రాయం. మరికొందరు ఈ స్థంభంక్రింద నాగలోకంకు మార్గం కలదని విశ్వసిస్తారు.

ఈ విరతేశ్వరాలయం ప్రస్తుతం శిథిలావస్థలో వున్నది. దానిని పునరుద్ధరించే బాధ్యతను దేవాలయ అధికారులు గాని, గ్రామ ప్రజలుగాని గుర్తెరింగినట్లు కనబడదు.

ఈవూరిలో ఇంకా అనేకమైన చిన్న చిన్న దేవాలయాలు వున్నాయి. నాటికి నేటికి ఈ వూరిలో రెండు, మూడు గజాల లోతు మట్టిత్రవ్వితే ఏదో ఒక శిల్పమో, లేక స్థూపంకు సంబంధించిన రాయో కనబడక తప్పదు. ఇంతగా శిల్ప సంపదలతో అలరారిన ఈ గ్రామంలో నేడు ఎవ్వరు వీటిని జాగ్రత్తపరచుకొనుటకు శ్రద్ధ వహింపకపోవడం చాల శోచనీయమైన విషయం. పురాతన వస్తుశాస్త్రంవారు స్థూపం ఉన్న ప్రాంతమట్టుకు పదిల పరుపబడ్డ ప్రదేశంగా (Protected area) ప్రకటించారు. కాని భట్టిప్రోలు ప్రాంతాలలో దొరికే ఇతర శిల్పాలగూర్చి వారు ఏమి శ్రద్ధవహించడంలేదు. నాలుగు ఏండ్లకు పూర్వం అంటే 1957 సం|| లో ఒక రాతి శిల్పం ఈ వూరి పరిసరాలలో దొరికింది. (ప - 5) అది సుమారు 56 అంగుళాలు ఎత్తు ఉంటుంది. అది విరతేశ్వరాలయంకు ఆగ్నేయంగా సుమారు 50 గజాల దూరంలో ఒక బీలంలో దొరికింది. దానిమీద ఏమి లిపి కనిపించలేదు. కాని అది ఒక యోధునిశిల్పం లాగున్నది. ఎడమచేతిలో డాలును, కుడిచేతితో కత్తిని పట్టుకొని ఎదుటివానిని ఎదిరించు చున్నట్లు నిలబడి ఉంటాడు ఈ యోధుడు. ఇది ఏకాలంనాటి శిల్పం అన్నది నిర్ణయించడం అస్పష్టముగా నున్నప్పటికి ఇది వీర శిల్పం (Hero stone) అయి ఉంటుందేమో అన్న అనుమానం కలుగు తుంది.

వీరుడు యుద్ధంలో పోరాడుతు పని పోయిన వీరస్వర్గం అలంకరిస్తాడని హిందువుల నమ్మకం. దాని ప్రకారం ఆ వీరుని చిహ్నంగా ఒక శిల్పంను ప్రతిష్ఠించేవారు ఆ రోజులలో. సాధారణంగా వీరుడు చేతిలో విల్లును ధరించినట్లు ఆ శిల్పాన్ని చెక్కేవారు. కొన్ని రాళ్ళమీద వీరుడు గుఱ్ఱంమీద స్వారి చేస్తున్నట్లు, కొన్నిటిమీద ఏనుగుమీద కూర్చున్నట్లు, మరికొన్నిటిమీద శత్రువులతో ఆ యోధుడు పోరాడుతున్నట్లు చెక్కేవారు. ఇటీవల దొరికిన ఈ శిల్పంలో చేతిలో కత్తి డాలు పుచ్చుకొన్నట్లు చెక్కిఉన్నారు.

ఈ శిల్పం దొరికి సుమారు 4 సం|| లైనది. పురాతన వస్తుశాస్త్రమువారికి ఈ విషయం తెలిపినప్పటికి వారు ఎటువంటి శ్రద్ధ చూపలేదు. వారి దృష్టిలో ఈ శిల్పం అంత ముఖ్యం కాదనిపించిందేమో. ఏది ఎట్లున్న శిల్పం బాగా ఆకర్షణీయంగానే ఉన్నది. కాకపోతే మట్టిలో ఉన్నందువల్ల కొంత దెబ్బతిన్నట్లు కనుపిస్తుంది. ఈ శిల్పంను జాగ్రత్త చేయడంలో అశ్రద్ధ వహించడం మంచిది కాదని అనిపిస్తుంది.

---

## అయిదు పదులు

(12 వ పేజీ తరువాయి)

ఊరు, ఊరు. దండోరావేయొచ్చు. పొది దగ్గు దగ్గాను ఇద్దరూ నావేపు చూశారు. పాలేరు మొహంలో నెత్తురుచుక్కలేదు. వాడిభార్య తల నేలకు దించింది. కోపంగా వారివేపుచూసి అక్కడ్నుంచి కదిలాను. నా ఆలోచనలన్నీ ఇప్పుడు వెంకడిపై కేంద్రీకరించబడి ఉన్నాయి. రాత్రి సంగతి వాడికితెలుసా, తెలుస్తే?, ఎలా అయినా వాడిని మళ్ళీ ఈ సంగతి ఎత్తకుండా చేయాలి. నాకు ఈ పని ఏమంత పెద్దది కాదు. కాని ఎందుకు వెంకడ్ని బెదిరించాలి, వాడి తప్పేముంది ఇందులో. ఉన్నమాటే వాడన్నాడుగాని కొత్తవిషయమేమీ కాదుగా? ఈ సంగతి చాలా మందికి, ఈ పాటికే తెలిసుండాలి, తెలిస్తే అందరూ అనుకోరేం. పాలేరువేపు కోపంగాచూసి అనవసరంగా వాణ్ణి హడలెత్తించాను, వాడన్నమాటల్లో సత్యం లేకపోలేదు. నేను రత్తికిచ్చిన ఇనామేమిటి? రత్తి ఇచ్చిన అనుభవానికి బదులేగా నేనిచ్చింది. అంతకు క్రితంరోజు, రచ్చబండదగ్గర దెబ్బలుతిన్నవ్యక్తి జ్ఞాపకానికొచ్చాడు. అతన్నందరూ నేరస్థుడన్నారు. తత్ఫలితంగా అతన్ని తన్నారు. కాని నేను నేరస్థుణ్ణి కానా? ఆ వ్యక్తి పరిస్థితిలో నేనుంటే? నా ఒళ్లు జలదరించింది. కాని నాకు పలుకుబడి ఉంది. అధికారముంది, ధనముంది. అందుకే నన్నెవరూ ఏమీ అనరు. ఆ నాడే తిరిగి పట్నమొచ్చేశాను. అంతా కొద్దికాలంలో సినిమాలా జరిగిపోయిన సంఘటనలు. ఆ నాటి రాత్రి, ఒక ముగ్ధ, అమాయిక అయినస్త్రీ శీలాన్ని 50 రూ||లకే చీప్‌గా, అధికార ముండబట్టి కొనగలిగాను. పశువులా ప్రవర్తించి, పిదప ఆమెను మరిచిపోగలిగాను. కాని రత్తి నిజంగా నన్ను ప్రేమించింది. లేకుంటే ఆనాటి రాత్రి అరిచి గోలచేసుండేది. ఇన్నాళ్లు నన్ను జ్ఞాపకానికుంచుకునేది కాదు. ఏడేళ్ల తరవాతకూడా నన్ను గుర్తించ గలిగింది. నాది ఒట్టి కామం. అందుకే నేను ఆమెని అంత తొందరగా మరిచిపోగలిగాను, నన్నీనాటికీ పీడించే విషయం ఒక్కటే. రత్తికి నేను బక్షీసు ఇవ్వలేక పోయాను. అనుభవానికి మాత్రమే అయిదు పదులిచ్చాను. అయిదు పదులు.... పాముల్లా నాకళ్లల్లో నృత్యం చేస్తున్నాయి.

—o—